క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ పెద్ద ఓబన్న

సిద్దవటం: సిద్దవటం ఎస్ఐగా పెద్దఓబన్న గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ లక్ష్మీనారాయణ వీఆర్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వల్లూరులో పనిచేస్తున్న పెద్ద ఓబన్న వచ్చారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, పేకాట నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

పంటల పరిశీలన

పుల్లంపేట: మండలంలోని అనంతంపల్లి, రంగంపల్లి, జాగువారిపల్లి, కొమ్మనవారిపల్లి, రెడ్డిపల్లి గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న అరటి, బొప్పాయి, తమలపాకుల తోటలను అధికారులు పరిశీలించారు. మండలవ్యాప్తంగా రూ.15 కోట్లు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు.

ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలి

పెనగలూరు (ఓబులవారిపల్లె): ఇంటింటికీ వెళ్లి కులగణనపై సర్వే నిర్వహించాలని మండల వైస్ ప్రెసిడెంట్ కొండూరు విజయ్ రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో వీఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణనపై ప్రతి ఇంటికీ వెళ్లి నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి వివరాలు తెలియజేయాలన్నారు. సర్వేచేసేటప్పుడు ఎలాంటి సర్టిఫికెట్లు అడగరాదన్నారు. వారంలోపల ఈ కులగణన సర్వే పూర్తిచేసి నివేదికలు అందించాలని కోరారు. ఈకేవైసీ తీసేటప్పుడు ఎవరైనా ఇండ్లవద్ద లేకుంటే రెండోసారి ఆ కుటుంబం వద్దకు వెళ్లి ఖచ్చితంగా ఈకేవైసీ తీయాలని తెలియజేశారు. ఎంపీడీఓ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ మురళీ, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పొదుపు చేయించడమే డీసీసీబీ లక్ష్యం


చిన్నారుల పేరిట బ్యాంక్ ఖాతాను తెరవాలని తల్లిదండ్రులకు తెలియజేస్తున్న అధికారులు

గాలివీడు: చిన్నారులతో పొదుపు చేయించుటకు బ్యాంకు ఖాతాలను తెరవడమే డీసీసీ బ్యాంక్ లక్ష్యమని మేనేజర్ వై.నారాయణరెడ్డి పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే పొదుపు నేర్పిస్తే భవిష్యత్తు బంగారు బాటగా ఉంటుందని, ఇందుకు చిన్నారుల తల్లిదండ్రులు కూడా బ్యాంక్‌లో అందిస్తున్న సేవలను గమనించి ఖాతాలను బ్యాంక్‌లో తెరవాలన్నారు. బ్యాంక్ ఏజీఎం నారాయణరాజు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ


పేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రాయచోటి అర్బన్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో దుప్పట్ల పంపిణీ జరిగింది. పట్టణంలోని కంసలవీధిలోని టుడేఫ్యాషన్ షాపులో లయన్ కూనా విజయకుమార్ ఆర్థిక సౌజన్యంతో సుమారు 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పియస్ హరినాధరెడ్డి, సభ్యులు రామమోహన్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణకు ఉపాధి

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో కూలీల వలసలతో పాటు కరువు నివారణకు ఉపాధి పనులను కల్పించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్యజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పండుగోల మణి, తోపు క్రిష్టప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నర సింహులు డిమాండ్ చేశారు. ఈనెల 14న విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహింప తలపెట్టిన ధర్నాకు సంబంధి ంచిన కరపత్రాలను గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఉపాధిహామీ జాబ్‌కార్డులోని ప్రతికూలీకి 200 రోజులు పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 కూలీగా అందచేయాలన్నారు. 14న జరుగనున్న ధర్నాకు అన్నమయ్యజిల్లా నుండి వేలాదిగా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలంటూ కోరారు. ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, దళితహక్కు ల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుధీర్‌లు పాల్గొన్నారు.

పూడికతీత పనులు

సిద్దవటం: మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భాకరాపేట గ్రామ శివారులో మురికి కాలువలో జేసీబీ యంత్రంతో పూడిక తీత పనులు చేపట్టామని గ్రామ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజి పూర్తిగా బూడిపోవడంతో మరికి నీరు రోడ్డుపైకి వచ్చిందన్నారు. స్థానిక సర్పంచ్ తుర్రా చిన్నక్క ఆధ్వర్యంలో జేసిబి యంత్రం సహాయంతో పూడిక తీత పనులు చేయిస్తున్నామని వివరించారు.

అసైన్డ్ భూములపై ఇక సర్వ హక్కులు

పేదలకు భూముల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : పేద, బడుగు, బలహీనవర్గాల భూములపై సీఎం జగన్ సకల హక్కులు కల్పిస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిన్నమండెంలో జరిగిన అసైన్‌మెంట్ భూములు, ఇనాం భూములు పట్టాల పంపిణీలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. చిన్నమండెం మండలంలో తొలి విడతగా అసైన్‌మెంట్ కమిటీకి సంబంధించి 145 పట్టాదారులకు గాను 167.51 ఎకరాల విస్తీర్ణపు భూములకు పట్టాలు అందజేసి వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. అలాగే 275 మందికి 311.37 ఎకరాల ఇనాం భూముల పట్టాలు అందజేస్తున్నామన్నారు. తహసీల్దార్ శ్రీరాములునాయక్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు బాబురెడ్డి, వైస్ ఎంపీపీ ఏజాస్‌ఆలీఖాన్, నిరంజన్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, కోఆప్షన్ నెంబర్ గౌస్‌సాబ్, ఎంపీటీసీలు రమేష్, శ్యామ్, వెంకటప్పనాయుడు, గంగులయ్య, రమణ; సర్పంచులు నజీర్‌అహమద్, మునల్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప పాల్గొన్నారు.

దిగువగొట్టివీడు గ్రామ ప్రజల కల నెరవేరిన వేళ...

దిగువగొట్టివీడు గ్రామంలో శోత్రియం భూముల పరిష్కారానికి మోక్షం లభించిన సందర్భంగా కస్పాలో రైతులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన అభినందనసభలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథ రెడ్డి, ఆర్డీఓ రంగస్వామిలతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువగొట్టివీడు గ్రామంలో శోత్రియం భూములను హక్కుదారులు ఎవరికైనా అమ్మాలన్నా వారసులకు ఇవ్వాలన్నా ప్రభుత్వం అనుమతులు ఉండేవి కావన్నారు. గ్రామంలో మొత్తం భూమి 5019.26 ఎకరాలు ఉందని, ఇందులో ప్రభుత్వ భూమి 3276.90 ఎకరాలు, శోత్రియం భూములు 1585.62 ఎకరాలు ఉన్నాయని ఈ సమస్య పరిష్కారంతో గ్రామంలో 670 మంది రైతులకు లబ్ది చేకూరుతోందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, పుల్లగూర వెంకటరమణ, మాజీ సర్పంచ్ నరసయ్యస్వామి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, కత్తి ఆంజనేయులు, కంబెల్ల రమణ, తమతం విశ్వనాధ, లోకేష్, రమణ, సూరి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తున్న సీఎం జగన్

గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలంలోని చిన్నమండెం-1 గ్రామ సచివాలయ నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ సలీం, విశ్రాంత తహసీల్దార్ రమణ, షారుల్లా, బురాన్‌ఖాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అక్షింతలు పంపిణీ

పుల్లంపేట: అయోధ్యలో రామ మందిరం భూమిపూజ సందర్భంగా పుల్లంపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం రాములవారి పవిత్రమైన అక్షింతలను పంపిణీ చేయనున్నట్లు జైశ్రీరామ్ భక్తులు, శ్రీరామ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి రాములవారి చిత్రపటం, అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి

సిద్దవటం: దివ్యాంగుల పిల్లలపై వారి తల్లిదండ్రులు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని సిద్దవటం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి ప్రసన్న తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం లోని భవిత కేంద్రంలో గురువారం అంతర్జాతీయ విభిన్న ప్రతి భావంతుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వికలాంగులకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించి వారందరిని సమాజాభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ప్రకటించారన్నారు. అంగవైకల్యం కలిగిన వారికి ప్రభుత్వం అన్నీ సదుపాయాలను కల్పిస్తోంన్నారు. అనంతరం దివ్యాంగుల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

మహిళాభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి


నందలూరు, రాజంపేట మహిళలకు ఆటోలను అందచేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి

రాజంపేట: మహిళాభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశేషకృషి చేస్తున్నారని రాజంపేట శాసనసభ్యుడు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే (మేడాభవన్) కార్యాలయంలో ఉన్నతిమహిళశక్తి పథకంలో మంజూరైన రాపూరు రేణుకమ్మ(నందలూరు), వై.దుర్గమ్మ(రాజంపేట)లకు ఆటోలను ఎమ్మెల్యే అందచేశారు. మహిళల్లో ఆర్థికభరోసా కల్పించేందుకు ఆటోలో తాను మొదటగా ప్రయాణించి టికెట్ చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల్లో ఆర్థికభరోసా కల్పించేందుకే ఉన్నతి మహిళాశక్తి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. లబ్ధిదారులు ఆటో కొనుగోలుకు అయ్యే ఖర్చులో కేవలం 10 శాతం మాత్రమే శక్తి కార్యక్రమం కింద మహిళలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. మిగత 90శాతం రుణం సెర్ప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. కార్యక్రమంలో నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనరు కృష్ణారావు, రాజంపేట మున్సిపాలిటి జెసీఎస్ కన్వీనరు వడ్డెరమణ, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరక్టరు సయ్యద్‌అమీర్, నందలూరుజెసీఎస్ కన్వీనరు కలీం, దళితనేత ఆర్ముగం విశ్వనాధ్, మైనార్టీ నాయకులు కరీముల్లా, ఏపీఎం వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవం

రాజంపేట టౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారి నరేష్‌బెహరా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.పురుషోత్తం ప్రారంభించి మాట్లాడారు. సైనికుల సహాయ నిధికి ఎన్‌సీసీ విద్యార్థులు విరాళాలు సేకరించడం అభినందనీయమని కొనియాడారు. డిగ్రీ కళాశాల పీడీ మేజర్ విజయ్‌భాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాలధారణం నియమాల తోరణం

లక్కిరెడ్డిపల్లి: ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లిలో ఘనంగా జరిగిన అయ్యప్పస్వామి అంబులం పూజలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అయ్యప్ప మాలధారణం నియమాల తోరణమన్నారు. బుధవారం రాత్రి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లిలోని వారి స్వగృహంలో ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి అంబలం పూజలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజ అనంతరం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిక్ష ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, వైస్ ఎంపిపి సుబ్బరాయుడు, సర్పంచ్‌లు వెంకట నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే పక్కాగా చేయాలి


మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా

రాయచోటి అర్బన్ : రాయచోటి అర్బన్ పరిధిలో త్వరలో జరుగనున్న కులగణన సర్వేను ఎటువంటి లోపాలు లేకేండా పక్కాగా చేపట్టాలని మున్సిపల్ ఛైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాష కోరారు. గురువారం మున్సిపల్ సబాభవనంలో ప్రజాప్రతినిధులకు, అధికారులు, సచివాలయం సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కులగణ సర్వేపై వలంటీర్లు, సచివాలయం సిబ్బంది ప్రజలకు తగుమేర అవగాహన కల్పించాలన్నారు. స్పెసల్ ఆఫీసర్ రాజశేఖరరెడ్డి, సోషియల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు నరసింహారెడ్డి, షబ్బీర్ ,వైఎస్ఆర్‌సిపి నేతలు ఫయాజ్ అహమ్మద్, జానం రవీంద్రయాదవ్, బుజ్జి బాబు, మున్సిపల్ అధికారులు మల్లికార్జున, సుబ్బరాయుడు, లక్ష్మి, సుధాకర్‌నాయక్, మాసుమ్‌బాష, తిరుమల రావు, సచివాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమాధికారులు, వెల్ఫేర్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

ఉచితంగా నీటి సరఫరా



మున్సిపల్ ఛైర్మన్ సొంత ట్యాంకర్ ద్వారా ఉచితంగా నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్: పట్టణానికి మూడు రోజులుగా నీటిసరఫరా నిలిచిపోవడంతో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీకి సంబంధించిన ట్యాంకర్లతో పాటు మున్సిపల్ ఛైర్మన్‌కు చెందిన సొంత ట్యాంకర్లతో ఉచితంగా నీటిని సరఫరా చేయించారు. ఇందుకోసం తన వ్యక్తిగత సిబ్బందిని ఏర్పాటు చేసి నీటి కోసం ఏ వార్డు ప్రజలు ఫోన్ చేసినా ఆ వార్డులోకి ట్యాంకర్లను పంపించారు. అన్నమయ్య డ్యాంలోని ఫిల్టర్ల ద్వారా పట్టణానికి నీటి సరఫరా జరుగుతుంది. ఇటీవల వీచిన గాలులకు డ్యాంలో కరెంటు స్తంభాలు, వైర్లు నేలకొరిగి విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవడంతో ఈ పరిస్థితి నెలకొంది. నీటికి ఇబ్బందికర పరిస్థితి తలెత్తిన సమయంలో ఛైర్మన్ శ్రద్ధ తీసుకోవడంతో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

మంచి క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యం


క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి: గ్రామస్థాయిలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులకు క్రీడా పోటీలకు సంబంధించిన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ శంకర్ నాయుడు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం

వీరబల్లె (రాయచోటిటౌన్) : వీరబల్లె మండల పరిధిలోని మట్లి గ్రామంలోని వడ్డెపల్లెలో తాగునీటి సమస్యను ఆ గ్రామ సర్పంచ్ సోమూరపు నాగార్జునాచారి పరిష్కరించారు. తాగునీటి సమస్యను గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి దానికి కావాల్సిన నిధులు సమకూర్చి బోరు బావికి మోటారు, పైపులు, విద్యుత్ కలెక్షన్స్‌తో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్


శివునిపల్లిలో తుఫాన్‌కు దెబ్బతిన్న అరటి పంటను పరిశీలిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

సిద్దవటం: మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ తెలిపారు. సిద్దవటం మండలం లోని శివునిపల్లి గ్రామంలో గురువారం దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివునిపల్లి గ్రామంలో జోగుపల్లి సుబ్బారెడ్డి అరటి పంట సాగుకు రూ.7 లక్షలు ఖర్చు చేశారన్నారు. ఈ తుఫాన్ కారణంగా పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్ట చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. దస్తగిరిరెడ్డి, సిద్దవటం మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర.. ఇది అందరి ఆట

ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు


కిట్లు పంపిణీ అనంతరం విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా గొప్ప ఆలోచనతో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమమే ఆడుదాం ఆంధ్రా అని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మండల కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రా ఇది మన అందరి ఆట అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆటల ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, కోకో వంటి ఎంపిక చేసిన 5 క్రీడాంశాల్లో గ్రామ,వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఈ నెల 15 నుంచి 2024 ఫిబ్రవరి 3 వరకు ఈ క్రీడా సంబరాలు కొనసాగుతాయన్నారు. యువతలో ప్రతిభను వెలికితీసి, వారికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చేందుకు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అన్ని స్థాయిల్లో కలిపి 50 రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో దాదాపు 3లక్షల మ్యాచ్‌లు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. 1902కు కాల్ చేయడం ద్వారా లేదా సమీప గ్రామ సచివాలయాలను సంప్రదిస్తే సంబంధిత అధికారులు రిజిస్టర్ చేసేందుకు సహాయపడతారన్నారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీలు, పతకాలు, నగదు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా టూ రిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, ఉప సర్పంచ్ తోట సాయి, గునిశెట్టి రమేష్, పట్టణ అధ్యక్షులు సీహెచ్.రమేష్,, తహసీల్దారు రామ్మోహన్, ఎంపీడీఓ జాషువా, ఎంఈవో రామయ్య, ఎంపీటీసీ బండారు మల్లికార్జున పాల్గొన్నారు.

భుజంగేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

పట్టణంలోని భుజంగేశ్వరస్వామి దేవస్థానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గురువారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓ కొండారెడ్డి, ఆలయ ఛైర్మన్ పి సుబ్బరాయుడులు ఆలయానికి ప్రాకార నిర్మాణం, ధ్వజస్థంభ పునః నిర్మాణంపై నిధులు మంజూరు చేయించాలని ప్రభుత్వవిప్ కొరముట్లకు వినతి ఇచ్చారు. స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. త్రివిక్రమ్, సుధీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ యదుభూషణ రెడ్డి

రాయచోటి అర్బన్ : జగనన్న పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మున్సిపల్ వైస్ ఛైర్మన్ దశరథరామిరెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని బోసనగర్ -1 సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి..కార్యక్రమం నిర్వహించారు. జగనన్న పాలన రాష్ట్రంలో స్వర్ణయుగాన్ని తలపి స్తోందన్నారు. ఎటువంటి సిఫారసులు లేకుండానే అర్హులందరికి సంక్షేమ,అభివృద్ధి ఫలాలు దక్కుతుండడం గొప్ప విషయమన్నారు. సమసమాజ స్థాపనకు జగనన్నను మళ్లీ సీఎంగా ఎన్నుకోవలసిన అవసరం ఉందన్నారు. వైఎస్ఆర్ సీపీ పట్టణ జేసీఎస్ ఇన్‌చార్జ్ నవరంగ్ నిస్సార్ అహమ్మద్, మున్సిపల్ డీఈ సుధాకర్‌నాయక్,ఆర్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి

గాలివీడు : వెలిగల్లు గ్రామం సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ కన్వీనర్ యదుభూషణ్ రెడ్డి, షేక్ ఖాదర్ మొహియుద్దీన్‌లు విచ్చేసి మాట్లాడారు. అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని నాలుగున్నరేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రగతిపథంలో నిలపడాన్ని వారు ప్రజలకు వివరించారు. మాజీ వక్ఫ్ బోర్డు సభ్యుడు బావ పకురుద్దీన్, రమణారెడ్డి, ఎంపీపీ షానవాజ్, విశ్వనాథ్ రెడ్డి, నాగేశ్వరమ్మ, వెంకట్రామి రెడ్డి, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన


పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న ఆచార్యులు రూత్

ఓబులవారిపల్లె: పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఉపాధి పొందవచ్చని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, అనంతరాజుపేట ఆచార్యులు డాక్టర్ సీహెచ్ రూత్ పేర్కొన్నారు. గురువారం వైకోట పంచాయతీ, తిరుగుడుపల్లి గ్రామంలో పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూత్ మాట్లాడుతూ పుట్టగొడుగుల యూనిట్లను గ్రామాల్లో సులభతరంగా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఇందుకు కావాల్సిన వనరులు, పుట్టగొడుగుల స్పాన్ వరిగడ్డి, పాలిథిన్ సంచెలు, ఫార్మాలిన్, వేపనూనె వంటి శుద్ధి చేసే కెమికల్స్ గురించి అవగాహన కల్పించి వాటిని పెంపకందారులకు అందజేశారు. పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఉపాధి పొందవచ్చని, ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు. ఆసక్తి కల్గిన వారు యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థులు మానస, గీత, కావ్య, పూజిత, మేఘనా పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో మంచి దిగుబడులు

లక్కిరెడ్డిపల్లి: మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ మానస పేర్కొన్నారు. గురువారం కోనంపేట గ్రామంలో మామిడి, కంది,కూరగాయ పంటలైన టమోటా, వంగ, మిరప పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వర్షాలు కురుస్తున్నందు వలన మామిడిలో పూత రావాలంటే ఆలస్యమవుతుందని, పూత రావాలంటే 13.01.14 రకం మందును 20 రోజులలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. ఇక ఈ వర్షాకాలంలో కూరగాయ పంటలలో ముఖ్యంగా బూజు తెగులు సోకే అవకాశాలు ఉన్నాయని, కావున 19.19.19 రకం మందును పిచికారి చేయాలన్నారు. వర్షాలు ఆగిపోయి ఎండబాగా కాస్తే కందిలో మంచి దిగుబడులు వస్తాయని, గడ్డి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీంతో పాటు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం విస్తరణ అధికారి డాక్టర్ లక్ష్మీదేవి, విహెచ్ఏ హరిత, తదితరులు పాల్గొన్నారు.

నిండు కుండల్లా చెరువులు


నీటితో కళకళలాడుతున్న చెరువు

గాలివీడు: రాయచోటి నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ వెలిగల్లు రిజర్వాయర్ వరప్రదాయినిగా మారింది. ప్రధానంగా ఈ ప్రాంతానికి తాగునీరు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తోంది. కుడి, ఎడమ కాలువల ద్వారా గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, తూముకుంట ప్రాంతాలకు దాదాపు 56 కిలోమీటర్ల పొడవునా గల చెరువులు, కుంటలు జలకళలాడుతున్నాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సూచనల మేరకు రిజర్వాయర్ అధికారులు దాదాపు రెండు నెలల నుంచి కుడి, ఎడమ కాలువలను శుభ్రం చేస్తూ నీటిని వదిలారు. రిజర్వాయర్‌లో నిల్వ నీటిలో 1.14 టీఎంసీ నీటిని చెరువులకు, కుంటలకు నింపారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజర్వాయర్ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ రిజర్వాయర్ నీటిని కాలువల ద్వారా చెరువులు, కుంటలకు పూర్తి స్థాయిలో నీటితో నింపారు. రాయచోటి, గాలివీడు ప్రాంతాలలో రిజర్వాయర్ నీటిని శుద్ధి చేసి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అనునిత్యం అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. రిజర్వాయర్‌లో నీటి మట్టం 2.8 టీఎంసీలకు రాగా కుడి, ఎడమ కాలువల నీటి సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని డీఈ శిరీష్‌కుమార్ తెలిపారు.

నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం

జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి

రైల్వేకోడూరు అర్బన్ : రాజంపేట పార్లమెంట్ పరిధిలో తుపాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో మాట్లాడుతూ రాజంపేట బీజేపీ పార్లమెంట్ అధ్యక్షులు సాయిలోకేష్ తుపాన్‌పై ప్రభుత్వం స్పందించిన తీరును ముందు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎంపీ మిథున్‌రెడ్డిపై అనవసర విమర్శలు సరికాదన్నారు. తుపాన్ సంభవించిన మరుసటి రోజు పంట నష్టం అంచనాలను తయారుచేయమని ఎంపీ మిథున్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారని , జిల్లా కలెక్టర్, నాయకులు , అధికారులు పర్యటించి వివరాలు తెలుసుకున్న విషయం కనపడలేదా అని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల పక్షాన ఉంటారని 40 రోజుల్లోనే నష్టపరిహారం అందించిన ఘనత దేశంలోనే ఎక్కడా లేదన్నారు. వీలైతే బీజేపీ నాయకులు కేంద్రంతో మాట్లాడి రైతులకు సహాయం చేయాలే తప్ప మాటలు ఆపాలన్నారు. జెడ్పీటీసీ రత్నమ్మ, సిహెచ్.రమేష్, సుధాకర్‌రాజు, గునిశెట్టి రమేష్, బత్తల సుబ్రమణ్యం, బండారు మల్లికార్జున, ప్రతాప్‌రెడ్డి, చంగల్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.